విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలి

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

క్రీడలను ప్రారంభిస్తున్న చిన్నారెడ్డి

గోపా మోట, నవంబర్ 11 : విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ప్రణా ళికా సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. మండలంలోని బుద్ధారం గండి వద్ద ఉన్న గురుకుల విద్యాలయ క్రీడా మైదానంలో సోమవారం ప్రారం భమైన 10వ జోనల్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీల్లో గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన 11గురుకుల పాఠశాలలకు చెందిన 935మంది అండర్ 14, 17, 19 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు 11 నుంచి 14 వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బుద్ధారం గురుకుల విద్యాలయం కోసం ఇంకో 5ఎకరాల స్థలం ప్రభుత్వం ద్వారా వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. విద్యాలయం ప్రహారికి సోలార్ కంచెను ఏర్పాటు చేయిస్తామన్నారు. అంతకు మందు ఆయన జయన్న తిరుమలా పురంలో తమ సోదరి దివంగత విజయమ్మ జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రూ. 25 వేల విలువ గల కంప్యూటర్‌ను వితరణ చేశారు. కార్యక్రమంలో క్రీడా అధికారి భాస్కర్ గౌడ్, మల్టీ జోనల్ అధికారి రజినీ, ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపాల్ ఆరోగ్యం, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివా స్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ శేఖర్ గౌడ్ పీడీలు లక్ష్మి, అస్మత్ బేగం, నాగరాజు, హైమావతి, భారతి, జ్యోతి, ప్రియాంక, బాబు నాయక్, ప్రవీణ్, సురేశ్, భాను నాయకులు పాల్గొన్నారు.

వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

అంబేద్కర్‌చౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న వీవోఏలు

గద్వాల, నవంబర్11 : తెలంగాణలో పనిచేస్తున్న వీవోఏలకు ఉద్యోగభద్రత కల్పించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపా ధ్యాక్షుడు నర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ చౌరస్తాలో ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేసినట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీవోఏలకు మూడునెలలకు ఒక సారి రెన్యువల్ పద్ధతి ఉండడంతో అభద్రతా భావానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ప్రభుత్వం ఇచ్చిన పనులు చేస్తున్నప్పటికీ ఇంకా రెన్యువల్ పద్ధతి కొన సాగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం గ్రామ సంఘం నుంచి రావాల్సిన రూ.3వేలు ఇవ్వడం లేదన్నారు. ప్రస్తుతం వారు సెర్ప్ నుంచి రూ.5వేల వేతనం మాత్రమే తీసుకుంటున్నారని చెప్పారు. వీవోఏలకు ఓ వైపు ఉద్యోగ భద్రత లేక మరోవైపు కనీస వేతనం అమలు కాక అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించామని మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరసన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అంజి, తిమ్మప్ప, తిరుమలేశ్, శ్రీనివాస్, సురేశ్, చంద్రా ముఖి, అపర్ణ, భీమేశ్, విజయలక్ష్మి, హైమావతి, పావని, రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంత స్థలాన్ని కాపాడండి

తాసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

పెబ్బేరు, నవంబర్ 11 : పెబ్బేరులో సంత నిర్వహించే స్థలం ఇతరుల పాలుగాకుండా కాపా డాలని సంత స్థల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం పట్టణంలో పెద్దఎ త్తున బైక్ ర్యాలీ నిర్వ హించి, తాసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ లోనే పేరుగాంచిన పెబ్బేరు సంతకు ముప్పు ఏర్పడిందన్నారు. వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన ఈ ఇనాం భూమిని పూజారులు తమ పేర్ల మీద పట్టా చేయించుకున్నారని చెప్పారు. దీంతో సంతను ఎక్కడ జరపాలో అయోమయ పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఈ సంతలో వ్యాపారాల మీద వందల కు టుంబాలు జీవనం సాగిస్తున్నందున, వారి ఉపాధికి గండం ఏర్పడిందని..అందుకే ఇప్పుడు ఉన్న సంత స్థలాన్ని సంత నిర్వహణకే అప్పజెప్పాలని వారు వినతి పత్రంలో కోరారు.

PUBLIC NOTICE

This is to inform to the public in general that my client V. Anjaneyulu S/o Venkatesh R/o Madanapuram lost his Original Regd. Sale Deed Doc. No. 13827/2013, dt:11-12-2013 (Link Document) near Xerox Centre on his bike on 21-10-2024 and he made search for the said document The said document is for the lands Sy.No.869/A, 869/B, 875/B, 869/B, 875/B of Kothakota village. My client has made search for the same and made a police complaint through Meeseva to P S bearing No. 1520211024112229479 on 21-10-2024 police Kothakota, on that they made search for the same but in vain, and issued final missing certificate to that effect to my client. If any person found the above said Regd. Sale Deed inform me or to my client and hand it over the same.

LAKSHMIKANTHA RAO Advocate
1-4-143, Newtown, Mahabubnagar
Cell:9963496602

మెరుగైన వైద్య సేవలందించాలి

ఇటిక్యాల, నవంబర్ 11 : ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలం డోవైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి సిద్దప్ప సూచించారు. సోమవారం పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అలాగే గర్భిణులకు వైద్య పరీక్షలను నిర్వహిస్తూ కాన్పులు ప్రభుత్వ దవాఖానలో జరిగేవిధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ ప్రసూనా రాణి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రిజ్వానాత స్టీర్, వైద్యాధికారి జయమానసత తోపాటు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఏ ఒక్క ఇంటినీ వదిలిపెట్టకుండా సర్వే చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 11 : సమగ్ర కుటుంబ సర్వేలో ఏ ఒక్క ఇంటినీ వదిలి పెట్టకుండా పకడ్బం దీగా సర్వే చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి తాసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై వీసీ ద్వారా సూచనలు చేశారు. ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఎన్ని ఇండ్లు సర్వే పూర్తి చేశారు అనే వివరాలు ప్రతి రోజూ సాయంత్రం 5:30 గంటల లోపు స్పెడ్ షిట్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎన్యుమరేటర్ రాని పక్షంలో అతని స్థానంలో రిజర్వులో ఉన్న ఎన్యుమరేటర్‌ను పంపించి సర్వే చేయించాలని ఆదేశించారు. ఎవ రైనా ఎన్యుమరేటర్ టా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. వనపర్తి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్దేశించిన సమయానికి విజయవంతంగా ప్రారంభించినందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు. వీసీలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పీ సీఈవో యాదయ్య, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేనిదే సెలవు తీసుకోవద్దు

సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది అనుమతి లేనిదే సెలవు తీసుకో డానికి వీలు లేదని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరే ట్‌లో సర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 1,324 ఎన్యుమరేటర్ బ్లాక్‌లకు 1,54,793 కుటుంబాలను గుర్తించామని, ప్రతి ఈబీకి ఒక ఎన్యుమరే టర్‌ను నియమించినట్లు సీపీవో భూపాల్‌రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. సోమవారం వరకు 30,517 కుటుంబాల సర్వే పూర్తయ్యిందని, గ్రామీణ ప్రాంతంలో మొత్తం 23,742, మున్సిపాలిటీల్లో 6,775 కుటుంబాలను

పెద్దమందడి: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో సద్గుణ

సర్వే చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, ఏవో భానుప్రకాశ్, తా సీల్దార్ రమేశ్‌రెడ్డి, కిషన్‌నాయక్ ఉన్నారు.

వివరాలు నమోదు చేయించుకోవాలి

పెద్దమందడి, నవంబర్ 11 : గ్రామాల్లో ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేలో అధికారులు, ఎన్యుమరేటర్లకు సహకరించి వివరాలు నమోదు చేయించుకోవాలని ఎంపీడీవో సద్గుణ సూచించారు. సోమవారం మండలంలోని వెల్కూరు, గట్ల ఖానాపూర్ గ్రామాల్లో ఆమె సర్వేను పరిశీలించారు.

సర్వేలో తప్పలుంటే అధికారులే బాధ్యులు

అమరచింత, నవంబర్ 11: ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలని, అలా కాకుండా తప్పులు జరిగితే అధికారులే బాధ్యత వహించాలని తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని వివిధగ్రామాల్లో జరు గుతున్న కుటుంబ సర్వేను వారు సోమవారం వేర్వేరుగా పరిశీలించి మాట్లా డారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గోపాల్, వెంక టయ్య, నాగేంద్రం, అంగ ఖాడీ

వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీచర్లు, ఆర్వీలు ఉన్నారు. అంతకు ముందు సర్వే పై అమరచింత ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వ హించి సూచనలు చేశారు.

సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

పాన్‌గల్, నవంబర్ 11 : సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని ఎంపీడీవో గోపాల్‌రావు కోరారు. సోమవారం మండలకేంద్రంతోపాటు శాగా పుల్, శాగా పుల్ తండా, మాధవరా పుల్లి తదితర గ్రామాల్లో నిర్వ హిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు.

సాతర్లలో సర్వేను పరిశీలిస్తున్న తాసీల్దార్ నరేందర్

ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించాలి

ఇటిక్యాల, నవంబర్ 11 : ప్రభుత్వ ఆదేశాలతో సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చిన సిబ్బందికి ప్రజలు సహకరించాలని తాసీల్దార్ నరేందర్ సూచించారు. మండలంలోని సాతర్ల గ్రామంలో చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ భీంసేన్‌రావు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్‌నారాయణ సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

అయిజ, నవంబర్ 11 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే కొన సాగుతున్నది. సోమవారం అయిజ మున్సిపాలిటీతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఎంపీడీవో వెంకటయ్య, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డిలు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎన్యుమరేటర్లకు వస్తున్న సందేహాలను నివృత్తి చేశారు. కుటుంబంలోని సభ్యులు ఇంటి దగ్గర ఉండి సమాచారం అందించాలని వారు సూచించారు.

వివరాలు పక్కగా నమోదు చేయాలి

గద్వాలటౌన్,నవంబర్ 11: సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల వివరాలను పక్కగా నమోదు చేయాలని మున్సిపల్

వితలాపురంలో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్

చైర్మన్ బీఎస్ కేశవ్ ఎన్యుమరేటర్లకు సూచించారు. మున్సిపాలి టీలోని ఒకటో వార్డు పరి ధిలోని నదిఅగ్ర హారంలో నిర్వహిస్తున్న సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాణిక్యమ్మ, మహేశ్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, నవంబర్ 11 : మండలంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆంజనేయరెడ్డి సోమవారం ఎల్కూర్, వీరాపురం, అమరవాయి గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో రాజశేఖర్, సూపర్ వైజర్లు హరిప్రియ, శేఖర్, ఎన్యుమరేటర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, నవంబర్ 11 : సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్నది. ఎన్యుమరే టర్లు మొత్తం ఎనిమిది పేజీలతో కూడిన రిపోర్ట్‌ను కోడ్‌ల రూపంలో సర్వే చేస్తున్నారు.

పీజీ కళాశాలలో అకాడమిక్ బిల్డింగ్‌ను త్వరలో ప్రారంభించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

గద్వాల రూరల్, నవంబర్ 11 : గద్వాల పీజీ కళా శాలలో అకా డమిక్ బిల్డిం గ్‌ను త్వరలో పూర్తి చేసి తరగ తులు ప్రారం భించాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని గద్వాల పీజీ సెంటర్‌లో బీఆర్ఎస్వీ సమావేశం సోమవారం నిర్వ హించి, కళాశాల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే పీజీ కళా శాలలో మౌలిక వస తులు కల్పించాలని, సరైన తరగతి గదులు లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చివరి దశలో నిర్మాణంలో ఉన్న అకాడమిక్ బిల్డింగ్ త్వరగా పూర్తి చేసి తరగతులు నిర్వ హించాలన్నారు. తరగతి గదులు కోరత వల్ల హాస్టల్‌లో క్లాసులు చెప్పాల్సి వస్తుందని, కొత్త కోర్సులు మంజూరు చేయ డానికి ఇబ్బంది అవుతుందన్నారు. కళా శాలలో ఉన్న సమస్యలు వెంటనే తీర్చాలని ప్రిన్సిపాల్‌కు విన తిపత్రం అంద జేశారు. అనంతరం కాలేజీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్య క్షుడిగా ఓంకార్, ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ, మెస్ ఇన్‌చార్జిగా దివ్య భారతి, జాయింట్ సెక్రటరీ బాలు, కార్యదర్శులుగా రాజశేఖర్, వీరేశ్, శ్రీను, ఆదిల్, హరీశ్, జోయేల్‌లను బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య నియమించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మాజ్, రమేశ్, బషీర్, భువన్, ఆఫ్రిది, నరేశ్, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లెలపాడులో మొసలి కలకలం

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 11 : అలం పుల్ మండలంలోని జిల్లెలపాడు గ్రామ సమీపంలో తుంగభద్ర నది ఒడ్డున సోమవారం ఉదయం మొసలి కలకలం రేపింది. జిల్లెలపాడు గ్రామానికి చెందిన మేకల శివనాయుడు సోమవారం ఉదయం మేకలను తోలు కొని మేప డానికి వెళ్లాడు. నది దగ్గరికి రాగానే నది ఒడ్డున ఒక మొసలి కనిపిం చడంతో హుటహుటిన గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. గ్రామస్తులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరు కోప డుతో వారి అలికిడితో మొసలి నదిలోకి వెళ్లి పోయింది. వెంటనే గ్రామస్తులు సంబం ధిత అధికారులు సమాచారం ఇచ్చారు. అధికారులు త్వరలోనే మొసలిని పట్టుకుంటామని ఎవరూ నది దగ్గరకు వెళ్లవద్దని హెచ్చరించారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

అమరచింత, నవంబర్ 11: మైనర్లకు బైక్‌లు, ఇతర వాహనాలను నడిపేందుకు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఆత్మకూర్ సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేశ్ హెచ్చరించారు. మండలంలోని మస్తీ పుల్ జెడ్పీ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై సోమవారం అవగా హన కార్య క్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం రాత్రి మీ గ్రామంలో ఇద్దరు మైనర్లు బైక్ నడప డుతో ఒక నిండు ప్రాణం పోయిందని, ఇప్పుడు వారు ఎంత పశ్చాతాపం పడిన పోయిన ప్రాణం తిరిగిరాదన్నారు. చిన్న వయస్సులో జైలు పాలుకావ డుతో వారి తల్లిదండ్రులు జీవితాం తం బాధప డాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మరో సారి జరగకుండా గ్రామ పెద్దల తోపాటు యువత కృషిచే యాలని సూచించారు. అలాగే ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్ సింగ్, ఉపాధ్యా యులు వెంకటన్న ఉన్నారు.

జేసీబీలతో నిర్మాణాలు తొలగింపు

వనపర్తి టౌన్, నవంబర్ 11: జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆయిల్ మిల్లు వెనుక ఉన్న నిర్మాణాలను మున్సిపల్ అధికారులు సోమవారం జేసీబీతో తొలగింపు ప్రక్రియను చేపట్టారు. కమిషనర్ పూర్ణచందర్ కథనం ప్రకారం వనపర్తి పట్టణానికి చెందిన మారం సతీశ్ 6-110/4, 6-110/5 పక్కన ఉన్న నిర్మాణాలను జేసీబీ సాయంతో తొలగించామన్నారు. గతంలో సతీశ్‌కు రెండుసార్లు నోటీసులు ఇచ్చిన సరైన సమాధానం తెలకపోవ డుతో పాటు నిర్మాణానికి దరఖాస్తులు చేసుకో లేదని ఆయన చెప్పారు. కాగా మారం సతీశ్ తాను నిర్మాణాలు చేయడం లేదని స్థలానికి కంపౌండ్ వాల్ నిర్మాణం చేప ట్టామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా పోలీసులతో ఘటనా స్థలానికి వెళ్లి చేపట్టిన నిర్మాణాలను తొలగించినట్లు కమిషనర్ తెలిపారు.

మందుబాబులకు అడ్డాగా..

వడ్డేపల్లి, నవంబర్ 11 : మండలంలోని కొంకల జెడ్పీ హెచ్‌ఎస్ ఆవరణం మందుబా బులకు అడ్డాగా మారింది. పాఠశాలకు సెలవు వచ్చిందంటే చాలు మందుబా బులు రెచ్చిపోతున్నారు. ఆదివారం రాత్రి మందుబాబులు ఏకంగా హెచ్ఎం గదిలోకి తాగిన సీసాలు విసిరే శారు. గతంలో స్టోరూం తాళాలు పగుల గొట్టి ప్యాన్లు, బ్యాటరీలు ఎత్తి క్లారిని పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఉపా ధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సోమవారం హెచ్ఎం గ్రామ పెద్దలను పిలి పించి పాఠశాల అంటే దేవాలయంతో సమానమని అలాంటి పాఠశాలను మందుబాబు అడ్డాగా చేసుకోవడం సిగ్గుచే ట్టారు. దీనిపై గ్రామస్తులు సదరు యువకులను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని ఉపాధ్యా యులు గ్రామస్తులకు సూచించారు.

తపాలా కార్యాలయంలో తనిఖీలు

గట్టు, నవంబర్ 11 : మండలంలోని మాచర్ల గ్రామంలోని ఉప తపాలా కార్యాలయంలో పొదుపు ఖాతాల తనిఖీలో భాగంగా అన్ని రకాల ఖాతాలను తనిఖీ చేసినట్లు ఉమ్మడి జిల్లా తపాలా శాఖ పర్యవేక్షకురాలు విజయజ్యోతి తెలిపారు. తనిఖీలో తపాల శాఖ సహాయ పర్యవేక్షకుడు సైదానాయక్, వంశీ, తపాలా అధికారి మహబూ బ్‌నగర్ తూర్పు విభాగం మధుసూదన్‌రెడ్డి, ఎస్పీఎం మాచర్ల వారు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 11 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారు జామున చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం పుల్లూరు గ్రామానికి చెందిన మల్లె పోగు నాగరాజు అనే వ్యక్తి గ్రామం నుంచి ఉండవల్లి శివారులో జాతీయ రహదారిపై ఉన్న పత్తి మిల్లులో పత్తి ధర, తేమశాతం తెలుసు కొని వస్తానని చెప్పి ఇంటినుంచి బయలు దేరాడు. సోమవారం తెల్లవారుజామ 2:30 గంటల సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో నాగరాజు తలకు తీవ్ర గాయం కావడంతో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్ల డించారు.

కోర్టు సూపరింటెండెంట్‌కు రిమాండ్

గద్వాల అర్బన్, నవంబర్ 11 : జిల్లాలో భూ సేకరణలో కేసులో రూ.3కోట్లకు పైగా అవకతవకల కేసులో కోర్టు సూపరిం టెం డెంట్ సత్యనారాయణకు 14రో జుల రిమాండ్ విధిస్తూ సోమవారం జిల్లా జడ్జి వెంకటహైమా పూజిత తీర్పు వెల్ల డించినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన కథనం మేరకు జూరాల నెట్టెంపాడు భూసేకరణ కేసులో రూ.3కోట్లకు పైగా అవినీతికి పాల్పడినట్లు ఆరోప ణలు రావడంతో కోర్టు అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. అనంతరం ఈ వ్యవ హారంలో ప్రధాన నింది తుడైన కోర్టు సూపరింటెం డెంట్ సత్యనారాయ ణను అదుపులోకి తీసు కొని న్యాయస్థానంలో హాజరుపర్చగా జడ్జి విచారించి 14 రోజుల రిమాం డ్ అదేశించగా రిమాం డ్‌కు తరలించినట్లు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

రేవల్లి, నవంబర్ 11: తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీ చేసిన ఘటన రేవల్లి మండలంలోని చెన్నారంలో చోటు చోసుకున్నది. ఎస్సై రాము కథనం ప్రకారం గ్రామానికి చాకలి బాలస్వామి ఆదివారం మధ్యాహ్నం పొలం వద్ద మైసమ్మ పండుగ నిర్వహించుకోవ డానికి కుటుంబ సభ్యులందరూ కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లారు. రాత్రి 8 గంటలకు ఇంటికి తిరిగి రాగా తాళం విరగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో నుంచి దొంగలు రూ.20వేల నగదు అప హరించినట్లు గుర్తించారు. సోమవారం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

వనపర్తి టౌన్, నవంబర్ 11: జిల్లా కేంద్రంలో వ్యక్తి ఆదృశ్య మైన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. ఎస్సై హరిశ్చందర్ కథనం ప్రకారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బండారునగర్‌కు చెందిన చంద్రశేఖర్ బైక్ మెకానిక్ షాపులో పని చేస్తున్నా డి, రోజువారిగా పనికి వెళ్లినట్లే ఈ నెల 8న మెకానిక్ షాపునకు వెళ్తానంటు ఇంట్లో చెప్పి వెళ్లాడు. కాని ఇప్పటి వరకు తిరిగి రాక పోవడంతో బంధువుల ఇండ్లు, చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభించక పోవడంతో తమ్ముడు సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని విచారణ చేపడుతున్న ఎస్సై తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 11 : ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోనిర్వ హించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ , జెడ్పీ సీఈవో యాదయ్యలతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణికి మొత్తం 50ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

అబుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం

విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ మౌలానా అబుల్ కలాం అజాద్ జీవితం అందరికీ ఆదర్శ మని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. అబుల్ కలాం అజాద్ జయం తి పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆజాద్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న అబుల్ కలాం ఆజాద్ భారత దేశ తొలి విద్యామంత్రిగా పనిచేస్తూ ఆయన రూపొందించిన విద్యావిధానం దేశా భివృద్ధికి ఎంతో తోడ్పడిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, అధికారులు, మున్సిపల్ చైర్మన్ మహేష్, సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 10 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, నవంబర్ 11: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 10 ఫిర్యా దులు అందాయని ఎస్పీ రావుల గిరి ధర్ చెప్పారు. అందులో భూతగా దాల ఫిర్యాదులు 6, కుటుంబ తగా దాలు 2, పరస్పర గొడవలు 2 అందాయని ఎస్పీ చెప్పారు. సమస్యలను చట్టప్రకారంగా పరిష్కరించి బాధితులకు అండగా నిలవాలని ఆయన అధికారులకు సూచించారు.



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజావాణికి 38 ఫిర్యాదులు

- కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబర్ 11 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి 38 ఫిర్యా దులు అందినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేం దుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు లక్ష్మీనారాయణ, నర్సింగరావుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

- డీఎల్ఎస్ఏ సెక్రటరీ గంటా కవిత

మల్దకల్, నవంబర్ 11: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించినప్పుడే ప్రతిఒక్కరూ చైతన్యమవుతారని డీఎ ల్ఎస్ఏ సెక్రటరీ గంటా కవిత అన్నారు. మండలంలోని పాల్వాయి గ్రామ వైపునకు వెళ్తుండగా ఓ పొలంలో బాల కార్మికులు పన